

ఆంధ్రజ్యోతి
5

ANDHRAJYOTHY
విజయనగరం
జిల్లా వార్తలు
సోమవారం 29 సెప్టెంబరు 2025

దుర్గమ్మా.. దీవించమ్మా
- ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- వివిధ అవతారాల్లో దర్శనమిస్తున్న అమ్మవారు

6లో





1న దత్తిలో సీఎం పర్యటన

- పింఛన్‌దారులతో ముఖాముఖి
- పకడ్బందీగా ఏర్పాట్లు: కలెక్టర్ రామసుందర్‌రెడ్డి

విజయనగరం కలెక్టరేట్/ దత్తిరాజేరు, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి)

దత్తిరాజేరు మండలం దత్తి గ్రామంలో అక్టోబరు 1న జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రామసుందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సీఎం పర్యటన ఏర్పాట్లపై ఆదివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దత్తిలోని నాలుగు గృహాల వద్దకు ముఖ్యమంత్రి వెళ్లి నలుగురికి పింఛన్ పంపిణీ చేస్తారని తెలిపారు. అనంతరం పింఛనుదారులతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని, దీనికి దత్తి గ్రామానికి చెందిన ప్రజలే హాజరవుతారని చెప్పారు. సీఎం వెళ్లే గృహాలకు విద్యుత్ తనిఖీలు నిర్వహించాలని ఆ శాఖ అధికారులకు ఆదేశించారు. ప్రజావేదిక వద్ద మంచి కండిషన్‌లో ఉన్న అంబులెన్సు ఏర్పాటు చేయడంతో (మిగతా 7వ పేజీలో..)


దత్తిరాజేరు: అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ రామసుందర్ రెడ్డి


డ్రోన్ కెమెరా


పైడిమాంబ ఉత్సవాలకు 2 వేల మంది పోలీసులతో బందోబస్తు..

విజయనగరం క్రైం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పైడిమాంబ తొలేళ్ల, సిరిమాను ఉత్సవాలకు ఎస్పీ ఏఆర్ దామోదర్ పర్యవేక్షణలో 2వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించనున్నారు. వీరిలో అదనపు ఎస్పీలు ఇద్దరు, డీఎస్పీలు ఎనిమిది మంది, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలతో పాటు క్షేత్రస్థాయి సిబ్బంది ఉన్నారు. బాడీ కెమెరాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డ్రోన్ కెమెరాలను మూడు లాంతర్ల వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయనున్నారు. నగరంలోని ప్రధాన కూడళ్లల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు వీటికి అనుసంధానమై ఉంటాయి. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి సీతామరాజు జిల్లాలకు చెందిన పోలీసులు బందోబస్తు కోసం అక్టోబరు 4నే చేరుకోనున్నారు. సిరిమాను తిరిగే రోడ్లను డీఐజీ గోపీనాథ్ జట్టీ ఇప్పటికే పరిశీలించారు.

యంత్రాంగం ఉరుకులు పరుగులు

విజయనగరం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రధానమైన మూడు ఉత్సవాలు ఒకదాని తరువాత ఒకటి వస్తున్నాయి. వీటికంటే ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఉంది. ఈ నాలుగు కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లు, బందోబస్తు వంటివి నిర్వహించడం జిల్లా అధికార యంత్రాంగానికి కత్తిమీదసాములా మారింది. ఈ కార్యక్రమాలకు సమయం దగ్గరపడుతుండడంతో జిల్లా అధికార యంత్రాంగానికి ఉరుకులు..పరుగులు తప్పడం లేదు. కలెక్టర్‌గా రామసుందర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి 15రోజులు పూర్తికాలేదు. అదే విధంగా ఎస్పీ ఏఆర్ దామోదర్ కూడా కొత్తవారే. ఈ నేపథ్యంలో అక్టోబరు 1న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గజపతినగరం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. 2న దసరా వేడుకలను జిల్లా వాసులు ఘనంగా జరుపుకోనున్నారు. అనంతరం నాలుగు రోజుల వ్యవధిలో అంటే 6న విజయనగరం ఉత్సవాలు, మరుసటి రోజు 7న పైడిమాంబ సిరిమానోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమాలన్నీ యంత్రాంగానికి ప్రతిష్ఠాత్మకమే. భారీ బందోబస్తు, చక్కటి ప్రణాళికతో ఈ కార్యక్రమాలు చేయాల్సిందే. విజయనగరం, పైడిమాంబ ఉత్సవాలకు జిల్లా అధికార యంత్రాంగం మానసికంగా సిద్ధమైంది. ఇందుకోసం ఇప్పటికే ప్రణాళికతో ముందుకు సాగుతోంది. కలెక్టర్ రామసుందర్‌రెడ్డి, ఎస్పీ దామోదర్ అన్ని శాఖలకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బందితో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ పలు సూచనలు చేస్తున్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణ, బందోబస్తు వంటి విషయాల్లో ఎంటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. అయితే, తక్కువ కాలంలోనే మూడు ప్రాధాన్యత కార్యక్రమాల నిర్వహణ వారికి కత్తిమీదసామే.

అప్రమత్తతతోనే గుండె భద్రం





- జిల్లాలో పెరుగుతున్న గుండెపోటు మరణాలు
- చిన్నవయసులోనే ప్రాణాలు కోల్పోతున్న వైనం
- హృద్రోగ సమస్యలపై అవగాహన అవసరం
- ముందస్తు జాగ్రత్తలే శ్రీరామ రక్ష
- నేడు ప్రపంచ హృదయ దినోత్సవం

- ఈ నెల 25న విజయనగరంలోని దాసన్నపేటకు చెందిన వి.వెంకటసాయి మణికంఠ అనే యువకుడు గుండెపోటుతో మృతిచెందాడు. 2024 బీఈడీ స్టేట్ టాపర్ గా నిలిచిన మణికంఠ ప్రస్తుతం విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీలో బీఎడ్ చదువుతున్నాడు. బాత్‌రూమ్‌కు వెళ్లే క్రమంలో కుప్పకూలిపోయాడు. తోటి విద్యార్థులు ఆస్పత్రికి తీసుకెళ్లగా గుండెపోటుతో మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మణికంఠ వయసు 23 ఏళ్లు మాత్రమే.
- ఈ నెల 18న విజయనగరంలో పాలవలస సాయికిరణ్ అనే 19 ఏళ్ల యువకుడు మృతిచెందాడు. ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న సాయికిరణ్ కాలేజీలో ఎన్‌సీసీ ఎంపికల్లో భాగంగా పరుగు పందెం పోటీల్లో కుప్పకూలిపోయాడు. గుండెపోటుతో మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు.
- ఈ ఏడాది ఆగస్టు 14న ఎస్.కోట మండలం కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో పీఈటీ ప్రదీప్ భారతి గుండెపోటుతో మృతి చెందారు. తెలంగాణలోని నవోదయ విద్యాలయంలో పనిచేస్తున్న ఆయన వాలీబాల్ క్రీడల్లో విద్యార్థులకు శిక్షణనిచ్చేందుకు వచ్చారు. వాలీబాల్ శిక్షణ పూర్తవ్వగా అస్వస్థతకు గురయ్యారు. అక్కడే కుప్పకూలిపోయాడు. ఆయన వయసు 32 ఏళ్లు మాత్రమే.

విజయనగరం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి)

జిల్లాలో గుండెపోటు మరణాలు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. సాధారణంగా గతంలో పెద్ద వారికి ఎక్కువగా గుండెపోటు వచ్చేది. కానీ ఇప్పుడు అన్ని వయసుల వారూ దానిబారిన పడుతున్నారు. కరోనా వైరస్, వ్యాక్సినేషన్ తరువాత గుండెపోట్లు పెరిగినట్లు ప్రజలు అంటున్నారు. ఆహార అలవాట్లు, మద్యం, పొగ తాగడం వంటి కారణాలతో హృద్రోగ సమస్యలు ఎక్కువయ్యాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. మనిషిపై పెరుగుతున్న భారం, ఒత్తిడి కూడా ప్రధాన కారణాలుగా ఉన్నాయి. మారుతున్న పోటీ ప్రపంచంలో మనిషి తీవ్రంగా ఆలోచించడం, శరీరంపై భారం పెట్టడం కూడా రుగ్మతలకు ప్రధాన కారణం. గుండెపోటు అనేది తీవ్ర సమస్యగా, మహమ్మారిగా మారుతోంది. అయితే మిగతా రుగ్మతలు కొంత సమయమిస్తాయి. కానీ గుండెపోటు అలాకాదు. వచ్చిన కొద్ది సేపటికే వైద్యసేవలు అందాలి. అన్నింటికీ మించి గుండెపోటు సంకేతాలు అందిన వెంటనే మనమే మేలు కోవాలి. సంబంధిత నిపుణులకు చూపించుకోవాలి. గుండెకు రక్తం సరఫరా చేసే నరాలు పూడికపోతాయి. అప్పుడు నరాలు చిట్లి రక్తం గడ్డ కడుతుంది. గుండెకు రక్తప్రసరణ తగ్గిపోతుంది. ఛాతి బరువు లేక నొప్పితో పాటు శ్వాస ఆడక పోవడం, తల తిరగడం, చెమట పట్టడం, గుండెదడ, ఎడమచేతికి లేదా రెండు భుజాలకు, వెనుక భాగానికి, గొంతు భాగానికి నొప్పి పాకినట్లు ఉంటే అది కచ్చితంగా గుండె నొప్పిగానే పరిగణించవచ్చు. అప్పుడే గుండెపోటుకు దారితీసే అవకాశం ఉంటుంది. ముందస్తుగానే దీన్ని గుర్తించే చాలా పరీక్షలు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి. ప్రధానంగా కరోనరీ కాల్షియం స్కోర్ తెలుసుకోవడం ద్వారా గుండెపోటును నియంత్రించవచ్చు. కార్డియాక్ సిటీ స్కాన్ ద్వారా పరీక్షించుకోవచ్చు. ఇది రక్తనాళాల్లోని కాల్షియం మోతాదును లెక్కించి స్కోర్‌ను తెలియజేస్తుంది.

పరీక్షలు తప్పనిసరి..

సాధారణంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు విధిగా ఎప్పటికప్పుడు (మిగతా 7వ పేజీలో..)

మరమ్మతులు లేక.. మూలకు చేరి
- తాగునీటికి తప్పని అవస్థలు
- ఇదీ బొబ్బిలి మండలంలో చేతి పంపుల పరిస్థితి

7లో

వైద్యుడి లేక.. సేవలందక
- ఇదీ జామి పీహెచ్‌సీలో పరిస్థితి

7లో

11 వేదికల్లో విజయనగరం ఉత్సవాలు

6లో



విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయం

నగరపాలక సంస్థకు ఏడో ర్యాంకు

విజయనగరం రింగురోడ్డు, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): విజయనగరం నగరపాలక సంస్థకు ఏడో ర్యాంకును రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 123 మునిసిపాలిటీలకు పది అంశాల ఆధారంగా ప్రభుత్వం రేటింగ్ ఇచ్చింది. మొత్తం 100 మార్కులకు గానూ, 61 శాతం రేటింగ్‌తో విజయనగరం నగరపాలక సంస్థ ఏడో ర్యాంకు సాధించింది. గార్బేజ్, వీధి దీపాల నిర్వహణ, నీటినిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ, ఆదాయం, రెవెన్యూ స్కోరును పరిగణనలోకి తీసుకున్నారు. ఉత్తరాంధ్రలోనే ఏడో ర్యాంకు సాధించడంపై నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య ఆనందం వ్యక్తం చేశారు. అందరి సహకారంతోనే ఇది సాధ్యమైందన్నారు. తమపై మరింత బాధ్యత పెరిగిందని, వచ్చేఏడాది తొలి ర్యాంకు సాధించేలా చర్యలు చేపడతామన్నారు. ముఖ్యంగా పారిశుధ్యం, వీధి దీపాలు, ఇంటి నుంచి చెత్తసేకరణ, ఆదాయం పెరగడానికి మరింత కృషి చేస్తామని తెలిపారు.

పైడిమాంబ పండుగ చాటింపు


చాటింపు వేస్తున్న దృశ్యం


మహాచండీ అవతారంలో పైడిమాంబ

విజయనగరం రూరల్/ కల్చరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పైడిమాంబ పండుగ చాటింపు కార్యక్రమాన్ని ఆదివారం సంప్రదాయబద్ధంగా అధికారులు నిర్వహించారు. దేవదాయశాఖ సహాయ కమిషనర్, ఆలయ ఈవో కె.శిరీష ఆధ్వర్యంలో తలయారి రామవరపు చినపైడిరాజు మూడు లాంతర్ల వద్ద ఉన్న చదురుగుడి వద్ద అమ్మవారి చాటింపు డప్పులు కొట్టారు. మొక్కుబడులు తీర్చుకోవడానికి చాటింపు కార్యక్రమాన్ని శుభ ముహూర్తంగా ప్రజలు భావిస్తారు.

మహాచండీ అవతారంలో..

రైల్వే స్టేషన్ రోడ్డులోని వనం గుడిలో పైడిమాంబ అమ్మవారు ఆదివారం మహాచండీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పసుపు, కుంకుమ, చెరకు గడలను నైవేద్యంగా సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.


జోరుగా సుందరీకరణ పనులు

విజయనగరం టౌన్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): పైడితల్లి అమ్మవారి పండుగను పురస్కరించుకుని నగరంలో సుందరీకరణ పనులు జోరందుకున్నాయి. అక్టోబరు 6, 7 తేదీల్లో అమ్మవారి తొలేళ్ల, సిరిమాను ఉత్సవాలు జరగనున్నాయి. వీటిని తిలకించేందుకు ఉత్తరాంధ్ర నుంచే కాకుండా రాష్ట్రం, రాష్ట్రేతర ప్రాంతాల నుంచి అనేక మంది భక్తులు తరలిరానున్నారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలగనీయకుండా ఏర్పాట్లు చేయడంతో పాటు నగరాన్ని అందంగా తీర్చిదిద్దడంలో కార్పొరేషన్ అధికారులు నిమగ్నమయ్యారు. ఈ పనుల కోసం రూ.90 లక్షలు కేటాయించారు. నగరంలోని రహదారుల మరమ్మతులు, విద్యుద్దీకరణ, డివైడర్లు, గ్రిల్స్‌కు రంగులు వేయడం, ఫౌంటెయిన్లు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యం, లైటింగ్ వంటి పనులు చేపడుతున్నారు. ఈ పనులు 90శాతం పూర్తయ్యాయని కమిషనర్ పి.నల్లనయ్య తెలిపారు.


రైల్వేస్టేషన్ వద్ద రహదారి మరమ్మతులను పరిశీలిస్తున్న కమిషనర్ నల్లనయ్య తదితరులు

- ఆశావహుల్లో మొదలైన సందడి
- పదవుల కోసం కూటమి నాయకుల ఆరాటం
- పోటీకి వైసీపీ నేతలు విముఖత

పల్లెపోరుకు సన్నాహాలు


శృంగవరపుకోట మేజర్ గ్రామ పంచాయతీ వ్యూ

విజయనగరం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగు దశల్లో నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సన్నాహాలు చేస్తోంది. ఈ డిసెంబరు నెలాఖరు నాటికి ఓటరు జాబితా సిద్ధం, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడంతో పాటు రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని చూస్తోంది. వచ్చే ఏడాది జనవరిలో నోటిఫికేషన్ జారీ చేసి ముందుగా మునిసిపల్, ఆ తరువాత పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ వంటి ఎన్నికలను వరుసగా నిర్వహించాలని భావిస్తోంది. ఈ మేరకు జిల్లా యంత్రాంగం సైతం మానసికంగా సిద్ధమవుతోంది. దీంతో జిల్లాలో ఎన్నికల సందడి ప్రారంభమైంది. ఏ గ్రామంలో చూసినా.. ఎక్కడ చూసినా స్థానిక సంస్థల ఎన్నికలపైనే చర్చ నడుస్తోంది. పలానా వ్యక్తి సర్పంచ్‌గా నిలబడతాడట, ఎంపీటీసీగా పోటీచేస్తున్నాడట.. ఈసారి జడ్పీటీసీ ఆయనకే? ఎంపీపీగా ఆయనకు మాటిచ్చేశారట! ఇలా చర్చలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా టీడీపీ చోటా నేతల్లో ఎక్కువ సందడి కనిపిస్తోంది.

- 2021లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలోని 27 మండలాల్లో దాదాపు 90 శాతానికిపైగా స్థానాలను వైసీపీ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. జడ్పీటీసీ ఎన్నికల్లో అయితే అంతా ఏకపక్షమే. చీపురుపల్లి నియోజకవర్గంలో జడ్పీటీసీ స్థానాలను ముందుగానే ఏకగ్రీవం చేసుకున్నారు. అప్పట్లో గ్రామ వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా ఓటర్లను భయపెట్టి, ప్రలోభాలకు గురిచేసి పంచాయతీలను కైవసం చేసుకున్నారన్న విమర్శ ఉంది. అయితే ఈసారి జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో (మిగతా 7వ పేజీలో..)

మునిసిపాలిటీ హోదా దక్కేనా?

- పదేళ్లుగా ఎదురుచూస్తున్న నాలుగు మేజర్ పంచాయతీలు

శృంగవరపుకోట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల వేళ జిల్లాలోని నాలుగు మేజర్ పంచాయతీల స్థాయి పెంపు అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. మునిసిపాలిటీ హోదా కోసం శృంగవరపు కోట, కొత్తవలస, చీపురుపల్లి, గజపతినగరం మేజర్ పంచాయతీలు దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్నాయి. పదేళ్ల కిందట టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ నాలుగింటినీ పురపాలక సంఘాలుగా మార్చే ప్రయత్నాలు జరిగాయి. ఇందుకు సంబంధించిన నివేదికలు మునిసిపల్ శాఖకు చేరగా ఒక్క నెల్లిమర్లకు మాత్రమే నగర పంచాయతీ హోదా దక్కింది. అయితే, అప్పటికే పంచాయతీ పాలకవర్గం కొలువుదీరి ఉన్నందున అప్పటి సర్పంచ్‌లు పట్టణ హోదాను తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో ఆ ప్రక్రియ అక్కడితో ఆగిపోయింది. వైసీపీ ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ఈ నాలుగు మేజర్ పంచాయతీలను మునిసిపాలిటీలుగా మార్చాలన్న డిమాండ్ వచ్చింది. కానీ, జగన్ సర్కారు దానిపై శ్రద్ధ చూపలేదు. ఏ ప్రభుత్వమైనా ఈ పంచాయతీలను పుర పాలక సంఘాలుగా మార్చాలని చూస్తే పాలకవర్గ సభ్యులతో పాటు ప్రతిపక్ష పార్టీకి చెందిన వారు వ్యతిరేకించడం పరిపాటిగా మారింది. మునిసిపాలిటీగా మారితే ఇంటిపన్నులు విపరీతంగా పెరుగుతాయని, తాగునీటికి చార్జీలు ఎక్కువగా వసూలు చేస్తారని, ఉపాధి హామీ పనులు ఉండవని స్థానిక ప్రజలను నాయకులు భయపెడుతున్నారు. దీంతో మునిసిపాలిటీ హోదాను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. చీపురుపల్లి, గరివిడి మేజర్ పంచాయతీలతో పాటు చుట్టుపక్కల గ్రామాలను కలిపి ఇరవై ఏళ్ల కిందటే చీపురుపల్లిని అధికారులు నగర పంచాయతీగా చేశారు. దీనిపై వ్యతిరేకత రావడంతో తిరిగి ఆ హోదాను రద్దు చేశారు. అప్పటి నుంచి పట్టణ హోదా ఊసే లేకుండా పోయింది. శృంగవరపుకోట, కొత్తవలస మేజర్ పంచాయతీలు జిల్లా పరిధిలో ఉన్నప్పటికీ విశాఖ మహానగరానికి ఆనుకుని ఉంటాయి. బహుళ అంతస్థుల, వ్యాపార (మిగతా 7వ పేజీలో..)



11 వేదికల్లో విజయనగరం ఉత్సవాలు

● కలెక్టర్ రామసుందర్‌రెడ్డి

విజయనగరం కలెక్టరేట్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): విజయనగరం ఉత్సవాలను 11 వేదికల్లో నిర్వహిస్తున్నామని.. ప్రతి వేదిక వద్ద ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ రామసుందర్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉత్సవ వేదికల ఇన్‌చార్జి అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉత్సవాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉత్సవ ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. అందరూ సమన్వయం చేసుకుంటూ ఏదైనా సమస్య ఉంటే వెంటనే జేసీ దృష్టిలో పెటుకుని పరిష్కరించుకోవాలన్నారు. సమావేశంలో జేసీ సేతుమాధవన్, డీఆర్‌వో శ్రీనివాస్ మూర్తి ఉన్నారు.

ఎస్పీని కలిసిన ట్రైబుల్ రైట్స్ ఫోరం ప్రతినిధులు

విజయనగరం క్రైం, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఆర్ దామోదర్‌ను ట్రైబుల్ రైట్స్ ఫోరం చైర్మన్ ఆర్ఎస్ వరహాలుదొర ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, పూలమొక్కను అందజేశారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో ఉన్నవారి సమస్యలను ఎస్పీకి వివరించారు. ఎస్పీని కలిసిన వారిలో ఫోరం ప్రతినిధులు సరసం దొర, ధనుంజయ్, నాగరాజు పాల్గొన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విజయనగరం టౌన్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10గంటలకు ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్టు కమిషనర్ పి.నల్లనయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నగరవాసులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

లోక్ కల్యాణ్ మేళా

విజయనగరం టౌన్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): నగరంలోని జొన్నగుడ్డి ప్రాంతంలో ఉన్న ఆనందగజపతి ఆడిటోరియంలో సోమవారం ఉదయం 11 గంటలకు లోక్ కల్యాణ్ మేళా నిర్వహిస్తున్నట్టు కార్పొరేషన్ కమిషనర్ నల్లనయ్య తెలిపారు. ఈ మేళాలో వీధి విక్రయదారులకు గుర్తింపు కార్డులను అందజేస్తారని చెప్పారు. ప్రధానమంత్రి స్వనిధి ద్వారా ఆయా బ్యాంకుల్లో తక్కువ వడ్డీకి రుణాలు కూడా మంజూరు చేస్తారన్నారు.

స్టాండింగ్ కమిటీ సమావేశం

స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహిస్తారని కమిషనర్ నల్లనయ్య తెలిపారు.

ప్రజాధనాన్ని ప్రచారాలకు ఖర్చు చేయడం తగదు

గజపతినగరం, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): ప్రజా ధనాన్ని చంద్రబాబు పార్టీ ప్రచారాల కోసం ఖర్చు చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త పథకాలు అమలు చేయకుండా పాత పథకాలను ప్రచార ఆర్భాటం కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం శోచనీయమన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను అక్టోబరు నెల నుంచి గ్రామ స్థాయిలో ఎండగడతామన్నారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాజాంలో రారవే సమావేశం

రాజాం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాజాంలోని స్థానిక వేదగాయత్రీ జూనియర్ కళాశాలలో ఆదివారం రాజాం రచయితల వేదిక 128వ సమావేశం నిర్వహించారు. ఈ సమవేశంలో పాల్గొన్న ప్రముఖ విమర్శకుడు గార రంగనాథంను వేదిక సభ్యులు ఘనంగా సన్మానించారు. కవి నేతేటి గణేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఒమ్మి రమణమూర్తి, రౌతు గణపతిరావునాయుడు, పిళ్లా తిరుపతిరావు, నేతేటి విజయ శైలజ, తురంగి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

నెల్లిమర్ల, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): కొండవెలగాడ గ్రామంలో అజయ్‌బాబు ఆధ్వర్యంలో మొయిద సత్యనారాయణ సహాయంతో ఆటో స్టాండ్ ప్రధాన కూడలిలో 2 సీసీ కెమెరాలు, పైడితల్లి ఆలయం వద్ద 2 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు ఎస్ఐ గణేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకతాయిల ఆట కట్టించేందుకు ఈ కెమెరాలు ఎంతో సహాయపడతాయని అన్నారు.

గ్రంథాలయానికి టేబుళ్ల వితరణ

వేపాడ, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): మండల శాఖ గ్రంథాలయానికి వల్లంపూడి గ్రామానికి చెందిన సీతారామ యువజన సేవా సంఘం సభ్యులు రూ.22వేలు విలువ గల రెండు టేబుళ్లను అందజేశారు. అలాగే గ్రంథాల ఆవరణలో మొక్కలు నాటారు. అలాగే గ్రామంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులుగా నియమితులైన ముగ్గురిని సత్కరించారు. యువజన సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

ఎస్.కోట రూరల్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): ఎస్.కోట కందాళ వీధిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను ఆదివారం అరెస్టు చేసినట్టు సీఐ నారాయణమూర్తి తెలిపారు. ముందస్తు సమాచారంతో దాడి చేసి, ఐదుగురు పేకాట రాయుళ్లను పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.25,150 స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

దుర్గమ్మా.. దీవించమ్మా


● ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు
● ఆలయాల్లో ప్రత్యేక పూజలు
● వివిధ అవతారాల్లో దర్శనమిస్తున్న అమ్మవారు

దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా అమ్మవారి ఆలయాలు, మండపాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల దీపారాధన చేశారు. దుర్గమ్మ రోజుకో రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆదివారం చండీమాత రూపంలో దర్శనమిచ్చారు. ఈ పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.
(ఆంధ్రజ్యోతి బృందం)


కొత్తవలస: చిన్నిపాలెంలో దుర్గమ్మకు పూజలు


విజయనగరం కల్చరల్: డెంకాడ మండలం గుణుపూర్‌పేటలో దుర్గాదేవి


భోగాపురంలో దీపారాధన


విజయనగరం రూరల్: ప్రత్యేక అలంకరణలో కనకమహాలక్ష్మి


చీపురుపల్లి: చండీయాగం నిర్వహిస్తున్న భవానీలు


రాజాం: బిల్వార్చన నిర్వహిస్తున్న భక్తులు

మాట నిలబెట్టుకునే వ్యక్తి చంద్రబాబు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే లలితకుమారి

లక్కవరపుకోట, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రిగా చంద్రబాబు మాట ఇస్తే నిలబెట్టుకునే తత్వం ఆయన సొంతమని ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. ఆదివారం లక్కవరపుకోటలోని తన నివాసం వద్ద ఆమె విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీని పూర్తి చేశారన్నారు. జగన్‌లా మాట మార్చడం మడమ తిప్పడం చంద్రబాబుకు తెలియదన్నారు. 16 వేలమంది కుటుంబాల్లో ఆనందం నింపిన చంద్రబాబుకు, లోకేశ్, పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు చెప్పారు. ప్రతిఏటా డీఎస్సీ ఉంటుందని లోకేశ్ ప్రకటించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు.

కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

విజయనగరం దాసన్నపేట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ హయాంలో అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలకు అండగా నిలవడానికే డిజిటల్ బుక్ ప్రారంభించామని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ధర్మపురిలోని తన నివాసంలో ఆయన డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలను వేధిస్తే, ఎక్కడ దాక్కున్నా వదలిపెట్టమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నెక్కల నాయుడుబాబు, కేవీ సూర్యనారాయణ రాజు, సిరి సహస్ర, వర్రి నరసింహమూర్తి, జైహింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

దత్తిరాజేరు, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని దత్తి గ్రామంలో వచ్చేనెల 1న జరగనున్న సీఎం చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ కోరారు. ఆదివారం దత్తి గ్రామంలోని పాఠశాలలో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ముఖ్యమంత్రి పర్యటనకు మండలంలోని 35 పంచాయతీల నుంచి కార్యకర్తలు పాల్గొని విజయంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళా కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బోడసింగి సత్తిబాబు, క్లస్టర్ ఇన్‌చార్జిలు మిత్తిరెడ్డి ఈశ్వరరావు, పెద్దింటి మోహన్, ఎంపీటీసీ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సత్తా చాటిన బీసీ స్టడీ సర్కిల్ అభ్యర్థులు

విజయనగరం కలెక్టరేట్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని బీసీ స్టడీ సర్కిల్ ద్వారా డీఎస్సీకి కోచింగ్ తీసుకున్నవారిలో 19 మంది ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైనట్టు డీబీసీడబ్ల్యూవో జ్యోతిశ్రీ తెలిపారు. ఉపాధ్యాయులకు ఎంపికైన వారిని తన చాంబర్‌లో ఆదివారం అభినందించారు. గురజాడ అప్పారావు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా జిల్లాలోని 228 మంది అభ్యర్థులు పట్టణంలో కస్పా పాఠశాలలో శిక్షణ తీసుకున్నారని చెప్పారు. వీరిలో 19 మంది ఉపాధ్యాయ పోస్టులుకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

రాజాం రూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రాజాం రూరల్ సీఐ హెచ్.ఉపేంద్రరావు అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పలువురిని ఆదివారం స్థానిక ప్రైవేటు పాఠశాలలో మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ సభ్యులు కొత్తా సాయిప్రశాంత్ కుమార్, బీవీ అచ్యుతకుమార్, నీలకంఠేశ్వర యాదవ్, మజ్జి మదన్‌మోహన్, గట్టి పాపారావు, దామెర రాజా తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే నాగమాధవి

నెల్లిమర్ల, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదిగేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. ఆదివారం నెల్లిమర్ల నగర పంచాయతీలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని, మాట్లాడారు. రూ.2.69 కోట్ల వ్యాపారాలు చేసేందుకు ప్రభుత్వం ఆర్థికంగా రుణాలు ఇచ్చిందన్నారు. మొదటి విడతగా రూ.10వేలు నుంచి రూ.15వేలు పెంచినట్టు చెప్పారు. రెండో విడత రుణాన్ని సకాలంలో చెల్లించినవారికి రూ.50వేల రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి రాము, నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, జనా ప్రసాద్, జనా సంధ్యారాణి, రవ్వా నాని, ఆల్తి శంకరరావు, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

భోగాపురం, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల అభివృద్ధి నిమిత్తం కూటమి ప్రభుత్వం రూ.2,400 కోట్లు నిధులు అనుసంధానం చేసిందని ఎమ్మెల్యే లోకం నాగమాధవి తెలిపారు. భోగాపురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. తోటపల్లి కాలువ నిర్మాణానికి పూర్తి నిధులు అందనున్నాయన్నారు. జలజీవన్ మిషన్ పనులు త్వరలో పూర్తి చేస్తారన్నారు. అలాగే ప్రభుత్వం 25 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా చేసుకుందని ఆమె తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం విధ్వంసకర పరిపాలన చేసిందని ఆమె ఆరోపించారు. పార్టీ నాయకులు వి.రమణ, పి.జగదీష్, పల్ల రాంబాబు, కె.రఘు, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పూసపాటిరేగ ఏఎంసీ కార్యవర్గ ప్రమాణస్వీకారం


ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగమాధవి

పూసపాటిరేగ, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): పూసపాటిరేగ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్‌గా గేదెల గాయత్రీతో పాటు పాలకమండలి కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం నాగమాధవి, మార్క్‌ఫెడ్ చైర్మన్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కార్యవర్గం రైతులకు అన్ని రకాల సహకారాలు అందజేయాలన్నారు. బంగార్రాజు మాట్లాడుతూ పాలకవర్గానికి అన్ని విధాలుగా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి శంకరరావు, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, బీజేపీ ఇన్‌చార్జి బూర్లె శ్రీధర్, కడగల ఆనంద్, పల్లె భాస్కరరావు, గేదెల రాజారావు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు శివ పాల్గొన్నారు.

డ్వాక్రా బజారు సేవలు వినియోగించుకోండి


స్టాల్స్‌లో విక్రయిస్తున్న దృశ్యం

విజయనగరం సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన అఖిల భారత డ్వాక్రా బజారు సేవలను వినియోగించుకోవాలని డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ పాణి అన్నారు. ఈసందర్భంగా ఆమె ఆదివారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఈనెల 28 నుంచి అక్టోబరు 8 వరకూ ఈ బజారులో వివిధ రకాలు ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయాలు నిర్వహిస్తారని చెప్పారు. ఇక్కడికి వచ్చిన వారికి ముందుగా రిజిస్ట్రేన్ చేసి, తర్వాత అందరికీ స్టాల్స్ కేటాయించారన్నారు. నాబార్డు వారికి 60, మెప్మాకు 26, ఆర్‌వైఎస్ఎస్ వారికి 15 స్టాల్స్ కేటాయించినట్టు చెప్పారు. ఇక్కడ వచ్చిన వారందరికీ తాగునీరు, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. సోమవారం సాయంత్రం 4.30కు జిల్లా ఇన్‌చార్జి మంత్రి వంగలపూడి అనిత, జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే చేతులమీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ అదనపు సంచాలకులు సావిత్రి, సరస్ స్టేటు కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఉన్నారు.

బీజేపీని గుర్తించడం లేదు


వినతిపత్రం చూపిస్తున్న బీజేపీ నాయకులు

నెల్లిమర్ల, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో కూటమి నాయకులు బీజేపీ నాయకులను గుర్తించడం లేదని, ఈ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లామని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేష్ తెలిపారు. నెల్లిమర్లలో ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూసపాటిరేగలో ఆదివారం జరిగిన ఏఎంసీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి తమ పార్టీ నాయకులకు ఎలాంటి ఆహ్వానం లేకపోవడం విచారకరం అన్నారు. అలాగే పూసపాటిరేగ వ్యవసాయ కమిటీ పాలకవర్గంలో బీజేపీకి ఒక డైరెక్టర్ పదవిని కేటాయించినట్లు ప్రకటించారని, ఎవరితో సంప్రదించి ఆ వ్యక్తికి పదవి కేటాయించారని ప్రశ్నించారు. కూటమి పార్టీల మధ్య నెలకొన్న అవగాహనా లోపాలపై ఎమ్మెల్యే లోకం నాగమాధవికి వినతిపత్రం అందజేశామని చెప్పారు. ఈ సమావేశంలో నెల్లిమర్ల, డెంకాడ, భోగాపురం మండలాల అధ్యక్షులు షైపాడ ప్రసాద్, మణివర్మ, దుక్క అప్పలరాజు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దంతనాడ అప్పలాచారి, జిల్లా ఉపాధ్యక్షురాలు దోమ కామేశ్వరి, నడిపేన నారాయణమూర్తి, కె.రాము పాల్గొన్నారు.

నేటి నుంచి నిరాహార దీక్షలు

● జిందాల్ నిర్వాసితుల నిరసన

ఎస్.కోట రూరల్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): గత 100రోజులుగా శాంతియుత పోరాటం చేస్తున్నా ఎవరూ పట్టించుకోలేదని, సోమవారం నుంచి నిరాహార దీక్షలు చేపట్టనున్నామని జిందాల్ నిర్వాసితులు తెలిపారు. వంద రోజుల శాంతియుత పోరాటంలో పాల్గొన్న వృద్ధులను ఆదివారం బొడ్డవరలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా జగన్‌లు సత్కరించారు. ఇందులో భాగంగా అమ్మపాలెం గ్రామానికి చెందిన 95ఏళ్ల గొండ గడ్డమ్మను సత్కరించారు. న్యాయం జరిగేవరకు ఉద్యమంలో ఉంటామని ఆమె స్పష్టం చేశారు.


జిందాల్ ఉద్యమంలో పాల్గొన్న గడ్డమ్మను సత్కరిస్తున్న దృశ్యం

మహిళ ఆత్మహత్య

మెరకముడిదాం, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): బుదరాయవలస పోలీసు స్టేషన్ పరిధిలో సోమలింగాపురం గ్రామానికి చెందిన మణిపూర్ సరస్వతి(45) అనే మహిళ ఆదివారం చీమలమందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ జె.లోకేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గత మూడు సంవత్సరాలుగా సరస్వతి ఆరోగ్యం బాగోలేదు. దీంతో ఏప్రిల్ నెలలో ఆమె భర్త విశాఖపట్టణం ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించారు. అయినా ఆమె ఆరోగ్యం కుదుటపడలేదు. మానసిక స్థితి కూడా బాగోలేదు. దీంతో మనస్తాపం చెందిన ఆమె ఆదివారం ఉదయం ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో చీమల మందు తాగి, ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన బంధువులు వెంటనే చీపురుపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది.

పాము కాటుతో గేదె మృతి

వేపాడ సెప్టెంబర్ 28 (ఆంధ్రజ్యోతి): వేపాడ గ్రామంలో రౌతు వెంకటి అనే మహిళా రైతుకు చెందిన పాడి గేదె పాము కాటుతో మృతిచెందింది. ఆదివారం ఆ గేదె మేత మేస్తున్న సమయంలో గడ్డిలో ఉన్న పామును తొక్కేసింది. దీంతో ఆ పాము కాటు వేసింది. అక్కడికక్కడే గేదె మృతిచెందింది. ఈ గేదె సుమారు రూ.లక్షా 10వేలు విలువ చేస్తుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితురాలు కోరింది.

తేనెటీగల దాడిలో పలువురికి గాయాలు

నెల్లిమర్ల, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): పారసాం గ్రామంలో తేనెటీగల దాడిలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం ఆ గ్రామంలో గ్రామ దేవత పండుగ నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామస్థులంతా ఆలయానికి వెళ్తుండగా.. దారిలో బాణసంచా పేలుడు, డీజే శబ్దాలకు పక్కనున్న చెట్టుకు ఉన్న తేనెపట్టు కదిలింది. ఒకేసారి తేనెటీగలు గ్రామస్థులపై దాడి చేశాయి. దీంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కొండవెలగాడ పీహెచ్‌సీకి తరలించారు.

ఘనంగా జాషువా జయంతి


జాషువా చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

విజయనగరం దాసన్నపేట, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి వేడుకలను స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్‌వర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాషువా చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు కోటగిరి నారాయణరావు, కుసుమంచి సుబ్బారావు, పతివాడ రాజేష్, చీకటి దివాకర్, డాక్టరు కట్టమూరి చంద్రశేఖర్, నాలుగెస్సల రాజు, సురేంద్రబాబు పాల్గొన్నారు.

మహనీయుడు భగత్‌సింగ్



భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సీపీఐ నాయకులు

విజయనగరం దాసన్నపేట, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమర యోధుడు భగత్‌సింగ్ మహనీయుడని సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. భగత్‌సింగ్ జయంతి వేడుకలను అమర్‌భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బుగత అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

● తెలుగుభాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు నిర్వహించారు. అధ్యక్ష, కార్యదర్శులు గురుప్రసాద్, డా.జక్కు రామకృష్ణ, సీపీఎం నాయకుడు రెడ్డి శంకరరావు, సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

● నెల్లిమర్ల: భగత్‌సింగ్ స్ఫూర్తిగా కార్మికులు, కర్షకులు ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కల్లింపల్లి రామారావు పిలుపునిచ్చారు. ఆదివారం జరజాపుపేట అమరవీరుల స్థూపం వద్ద భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు.

క్యాన్సర్ నివారణ లక్ష్యంగా పనిచేయాలి

రాజాం రూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కిశోర బాలికల్లో గర్భస్థ క్యాన్సర్ నివారణ లక్ష్యంగా పనిచేయాలని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రొటేరియన్ డా.కళ్యాణ చక్రవర్తి అన్నారు. రాజాంలోని కల్కి ఇన్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బొబ్బిలి రోడ్డులో మొక్కలు నాటారు. అంతకుముందు రాజాంలోని విద్యానికేతన్ పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, రాజాం రోటరీ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. రోటరీ క్లబ్ రాజాం టౌన్ అధ్యక్షుడు గట్టి పాపారావు, కార్యదర్శి సప్పటి వసంతరావు, రోటేరియన్లు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు సిరిపురం విద్యార్థులు


రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

సంతకవిటి, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): సిరిపురం గ్రామానికి చెందిన ఆరుగురు క్రీడాకారులు ఈనెల ఏలూరులో జరుగనున్న రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. వారిలో ఆర్.స్వాతి అండర్ 16 విభాగంలో 60మీ రన్నింగ్‌కు, లాంగ్ జంప్‌కు, ఎస్.సునీత అండర్-18 విభాగంలో 2 కి.మీ రన్నింగ్‌కు, జి.మేఘన అండర్-18 విభాగంలో 100మీ హర్డిల్ రన్నింగ్‌నకు, ఎం.బాలాంజలి అండర్-18 విభాగంలో 100మీ రన్నింగ్‌కు, బీవీ లక్ష్మి అండర్-20 విభాగంలో 3 కి.మీ రన్నింగ్, డిస్కస్‌త్రోనకు, వి.రాజశేఖర్ అండర్-20 విభాగంలో 400మీ రన్నింగ్‌కు, జావెలిన్‌త్రోనకు ఎంపికయ్యారు. వీళ్లందరూ సిరిపురం జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. వీరు ఈనెల 14న శ్రీకాకుళంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్‌కు ఎంపికయ్యారు. వీరికి ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు ఆదివారం అభినందనలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల కలయిక

చీపురుపల్లి, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): చీపురుపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం అదే పాఠశాల వద్ద సమావేశమయ్యారు. 2002-03లో పదో తరగతి చదివిన విద్యార్థులంతా ఒక చోట చేరారు. రెండు దశాబ్దాల కిందట జరిగిన ఘటనలను వారంతా గుర్తు చేసుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు.


గురువులతో పూర్వ విద్యార్థులు

మరమ్మతులు లేక.. మూలకు చేరి

● తాగునీటికి తప్పని అవస్థలు ● ఇదీ బొబ్బిలి మండలంలోని పలు గ్రామాల్లో చేతి పంపుల పరిస్థితి



పిరిడి, రంగరాయపురంలో మరమ్మతులకు నోచుకోని చేతిపంపులు

బొబ్బిలి రూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో చేతిపంపులు మరమ్మతులకు నోచుకోకపోడంతో మూలకుచేరాయి.దీంతో వర్షాకాలంలో కూడా తాగునీటికి అగచాట్లు తప్పడం లేదు. పిరిడి పోలవీధిలో ఉన్న చేతిపంపు కొద్ది నెలల కిందట పాడయ్యింది. ఈ విషయంపై గ్రామ సచివాలయంలో ఎన్ని సార్లు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడంలేదని స్థానిక మహిళలు వాపోతున్నారు. ఈ బోరుపై చుట్టు పక్కల నివాసముంటున్న 25 కుటుంబాలు ఆధారపడుతున్నాయి. ఇక్కడ వీధి కుళాయిల నుంచి నీరు సక్రమంగా రాకపోవడంతో బోరు నీటినే వినియోగిస్తున్నారు.అలాగే రంగరాయపురంలోని ముఖ్య రహదారి పక్కన ఉన్న చేతిపంపు, పెంట గ్రామంలో గల ఎస్సీ కాలనీ, ఎరకొందరవలస గ్రామం శివారున గల చేతి పంపులు మరమ్మతులకు నోచుకోకపోవడంతో వర్షాకాలంలోనూ తాగునీటి అగచాట్లు తప్పడం లేదని పలువురు వాపోతున్నారు. కాగా పలు గ్రామాల్లో బోర్లు మరమ్మతుకు నోచుకోని విషయం తమ దృష్టికి రాలేదని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విశ్వతేజ తెలిపారు. త్వరలో చేతిపంపులకు మరమ్మతులు చేపట్టి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

వైద్యుడి లేక.. సేవలందక

● దిగువస్థాయి సిబ్బందే దిక్కు ● ఇదీ జామి పీహెచ్‌సీలో పరిస్థితి



పీహెచ్‌సీలో ఖాళీగా ఉన్న వైద్యాధికారి కుర్చీ

జామి, సెప్టెంబరు28(ఆంధ్రజ్యోతి):జామి పీహెచ్‌సీలో ఒక వైద్యుని ఉండడంతో సక్రమంగా సేవలందడంలేదు. దీంతో కిందస్థాయి సిబ్బంది సేవలందించాల్సివస్తోంది. కొద్దినెలలుగా ఇదే పరిస్థితి నెలకొన్నా జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు చోద్యంచూస్తున్నారని రోగులు వాపోతున్నారు.జామి పీహెచ్‌సీద్వారా మండలంతోపాటు ఎస్.కోట తదితర మండలాల్లోని పలుగ్రామాల రోగులకు సేవలందుతున్నాయి. గతంలో ఇక్కడ వైద్యాధికారి సామ్రాజ్యలక్ష్మితోపాటు అదనపు వైద్యురాలు నాగశ్వేత ఉండేవారు. ఓ వైద్యురాలు పూర్తిస్థాయిలో పీహెచ్‌సీలో వైద్యసేవలందిస్తే మరో వైద్యురాలు 104 ద్వారా ప్రతిరోజూ మండలంలోని రెండు గ్రామాలకు వెళ్లి ప్రజలకు వైద్యసేవలు అందించేవారు. నెలరోజుల కిందట ఒకవైద్యాధికారి అనారోగ్యం వల్ల సెలవుపై వెళ్లారు. దీంతో ఒకే వైద్యురాలు పీహెచ్‌సీలో, 104లో వైద్యసేవలందించాల్సివస్తోంది. పీహెచ్‌సీకి పలు రకాల వ్యాధులతో వస్తున్న రోగులకు సరిగ్గా సేవలందడంలేదు. ప్రస్తుతం స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్‌కార్యక్రమంలో భాగంగా వైద్యురాలు గ్రామాల్లో సేవలు అందించడంతో పీహెచ్‌సీకి వచ్చేవారికి దిగువస్థాయి సిబ్బంది వైద్యం కోసం దిక్కుగా మారారు. ఇక్కడ ఆరుగురు సిబ్బంది పనిచేస్తున్నారు. ఇక్కడ వైద్యుడు లేకపోవడం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ దృష్టిలో ఉన్నా అధికారులు పట్టనట్టుగా ఉండడం తమ పాలిట శాపంగా మారిందని రోగులువాపోతున్నారు.కాగా వైద్యాధికారి అనారోగ్యంతో సెలవులోఉన్నారని, త్వరలో విధుల్లో చేరుతారని వైద్యురాలు నాగశ్వేత తెలిపారు.

అప్రమత్తతతోనే గుండె భద్రం

(5వ పేజీ తరువాయి)

వైద్య పరీక్షలు చేసుకోవాలి. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి గుండె కాల్షియం స్కోర్ పరీక్ష చాలా ఉపయోగపడుతుంది. సుగర్, హైబీపీ, అధిక కొలస్ట్రాల్ ఉన్నవారు, కుటుంబంలో అప్పటికే గుండెపోటు వచ్చిన వారి రక్తసంబంధికులు, పొగతాగే అలవాటు, భారీ ఉబకాయం ఉన్నవారు ఈ పరీక్షలు చేసుకుంటే చాలా మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. 35 నుంచి 40 ఏళ్ల వయసులో ఒకసారైనా కాల్షియం స్కోర్ పరీక్ష చేసుకుకోవాలని అంటున్నారు. మూడు నుంచి 5 సంవత్సరాలకు ఒకసారి కాల్షియం స్కోర్ పరీక్ష చేయించుకోవడం చాలా ఉత్తమమని చెబుతున్నారు. కాల్షియం స్కోరు ఎక్కువగా ఉంటే కొలస్ట్రాల్ తగ్గించే స్టాటిన్లు వేసుకోవడం, వ్యాయామం చేయడం, ఆహారంలో మార్పులు చేసుకోవడం, అవసరమైన పరీక్షలు చేయించుకోవడం, తరచూ డాక్టర్లను సంప్రదించడం వంటి జాగ్రత్తలతో పెద్ద ప్రమాదం నుంచి కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

నిర్లక్ష్యం వద్దు..



గుండె సంబంధిత వ్యాధుల విషయంలో నిర్లక్ష్యం వద్దు. ముందుగా గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఎటువంటి ప్రమాదం ఉండదు. ఎప్పటికప్పుడు కాల్షియం స్కోరు పరీక్ష చేసుకోవడం చాలా ఉత్తమం. ఆహారంలో ఉప్పు, చక్కెరను తగ్గించాలి. జంక్‌ఫుడ్స్ జోలికి వెళ్లకూడదు. తాజా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి. ప్రతిరోజూ కనీసం 30నిమిషాల పాటు వ్యాయామం, నడవడం చేయాలి. యోగా, ధ్యానం చేయడం ద్వారా గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. గుండె జబ్బులు ఉన్నవారి కుటుంబీకులు, ఛాతినొప్పి, శ్వాస ఆడకపోవడం, ఆకస్మిక అలసట వంటిలక్షణాలు కన్పిస్తే ఆలస్యం చేయకుండా కార్డియాలజిస్టుని సంప్రదించాలి.

-డాక్టర్ బొబ్బిలి రవికిషోర్, కార్డియాలజిస్ట్, విజయనగరం

1న దత్తిలో సీఎం పర్యటన

(5వ పేజీ తరువాయి)

పాటు అత్యవసర మందులు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. తాగునీటి సరఫరా, ఆహారం, బందోబస్తు, పార్కింగ్ తదితర ఏర్పాట్లు బాగుండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ సేతు మాధవన్, డీఆర్వో శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

● దత్తి గ్రామంలో హెలీప్యాడ్ స్థలం, రూట్‌మ్యాప్‌లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. యుద్ధప్రాతిపదికన వీధుల్లో చెత్తను తొలగించాలని, కాలువలను శుభ్రం చేయాలని, రోడ్లను మరమ్మతు చేయాలని, గోతులను పూడ్చించాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ముఖ్యమంత్రి పంపిణీ చేయనుండడంతో, లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి వారి పేర్లను ఖరారు చేశారు. బహిరంగ సభ నిర్వహించే ప్రదేశాన్ని సందర్శించి వేదిక ఏర్పాట్లపై చర్చించారు. వర్షాలు పడినా ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. వీఐపీ లాంజ్‌ను పరిశీలించారు. వాహనాల పార్కింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్థానిక జడ్పీ పాఠశాలలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్, టీడీపీ మండల అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పల్లెపోరుకు సన్నాహాలు

(5వ పేజీ తరువాయి)

కూటమిదే హవా అన్న చర్చ నడుస్తోంది. ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వైసీపీ చోటా నేతలు విముఖత చూపుతున్నట్లు తెలుస్తోంది. పోటీకి దిగితేలక్షల రూపాయలు ఖర్చుచేయాల్సి ఉంటుంది. గెలుస్తామన్న నమ్మకం లేదు. అందుకే పోటీచేయడం దండగ అని భావిస్తున్నారు. జిల్లాలో చాలా నియోజకవర్గాల్లో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు పెరుగుతున్నాయి. వైసీపీ నుంచి వచ్చిన వారు స్థానికసంస్థల్లో పదవులు ఆశించకూడదని షరతు పెట్టి చేర్చుకుంటున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వైసీపీ కేడర్ వస్తామంటే టీడీపీ కేడర్ అంగీకరించడంలేదు.అయితే ఎమ్మె ల్యేలు చొరవ చూపుతుండడంతో వైసీపీనేతల చేరికకు మార్గం దొరుకుతోంది.

● ముందుగా మునిసిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. 2021లో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. వాటి పదవీకాలం 2026 మార్చి 17తో ముగియనుంది. మూడు నెలల ముందుగానే ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో విజయనగరం నగర పాలక సంస్థ, బొబ్బిలి, రాజాం మునిసిపాలిటీలు, నెల్లిమర్ల నగర పంచాయతీఉంది. గత ఎన్నికల్లో విజయనగరం, బొబ్బిలి, నెల్లిమర్ల స్థానాలను వైసీపీ గెలుచుకుంది. రాజాం మునిసిపాలిటీకి ఎన్నిక జరగలేదు. ఈసారి మాత్రం కూటమి పార్టీలకే అధికారం దక్కే అవకాశం ఉంది.

మునిసిపాలిటీ హోదా దక్కేనా?

(5వ పేజీ తరువాయి)

ఎము దాయాలతో ఇక్కడంతా పట్టణ కల్చరే ఉంటుంది. 50వేలకు పైబడి జనాభా నివశిస్తుంది. కానీ, మునిసిపాలిటీ హోదా మాత్రం దక్కడం లేదు. ప్రస్తుత మేజరు పంచా యతీల పాలక వర్గాల పదవీ కాలం వచ్చే ఏడాది ఏప్రిల్ 6తో ముగియనుంది. మూడు నెలల ముందే వీటికి ఎన్ని కలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ చూస్తుంది. ఈ మేరకు పంచాయతీరాజ్, పురపాలక శాఖ కమిషనర్లకు ఇప్పటికే లేఖలు పంపించింది. ఈలోగా అర్హత కలిగిన పంచాయతీలను పురపాలక, నగర పంచాయతీలుగా ఉన్నతీకరించడం, పట్టణ స్థానిక సంస్థల్లో పంచాయతీల ను విలీనం చేసే నిర్ణయాధికారం ప్రభుత్వానిదేనని, రిజర్వేషన్లు ఖరారు చేశాకే నోటిఫికేషన్ జారీ చేస్తామని ఎన్నికల సంఘం చెబుతుంది. దీంతో శృంగవరపుకోట, కొత్తవలస, చీపురుపల్లి, గజపతినగరం మేజర్ పంచాయ తీలపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న చర్చ అంతటా జరుగుతోంది. గతంలో పాలక వర్గాలు పదవీ కాలంలో ఉంటుండగా మునిసిపాలిటీలుగా మార్చే ప్రయత్నాలు జరగడంతో వ్యతిరేకత వ్యక్తమయ్యేది. అయితే, ఇప్పుడా ఆ పరిస్థితి లేదు. పాలక వర్గాల పదవీ కాలం మరో ఆరు నెలల్లో ముగియనున్నందున రాజకీయ పార్టీల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం లేదు.



బొబ్బిలి: దాడితల్లి అమ్మవారి ఆలయంలో కుంకుమపూజలుచేస్తున్న మహిళలు



బొబ్బిలి: మహాచండీ అలంకరణలో గొల్లపల్లి దాడితల్లి



బొబ్బిలి రూరల్:కృష్ణాపురంలో మహాచండీ దేవిరూపంలో అలంకరించిన దృశ్యం

మహా చండీగా దుర్గమ్మ దర్శనం

● భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రులు

బొబ్బిలి మండలంలోని పలు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రులు భక్తి శ్రద్ధలతో ఏడోరోజు కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా ఆదివారం దుర్గమ్మను మహాచండీగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితులు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక అలంకరించి, విశేష పూజలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

●బొబ్బిలిరూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కృష్ణాపురం, పిరిడిల్లో కొలువుదీరిన మండపాల్లో కనక దుర్గమ్మను మహా చండీదేవి రూపంలో అలంకరించారు.

● బొబ్బిలి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలిలోని గొల్లపల్లి దాడితల్లి ఆలయంలో అర్చకులు పిండిప్రోలు మణికుమార్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని మహాచండీగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంగారమ్మ ఆలయం భవానీ భక్తులతో ఆలయం కిటకిటలాడింది. అర్చకులు ప్రకాశ్ పండా ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీరాజరాజేశ్వరి అమ్మవారిగా పూజలు చేశారు. పాతడంపింగ్ యార్డు, బ్యాంకర్స్ కాలనీ, గొల్లపల్లి పైలవీధిలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. రావువారివీధిలో గురుస్వాములు రాములప్పన్న, బొత్స అప్పలు ఆధ్వర్యంలో మహాచండీయాగం చేశారు.ఈ సందర్భంగా అన్నదానం కార్య క్రమం ఏర్పాటుచేశారు.

ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి

● బొబ్బిలిలో మాజీ సైనిక సంక్షేమ సంఘం సమావేశం



మాట్లాడుతున్న రామినాయుడు

బొబ్బిలి/రూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి):ప్రభుత్వపథకాలు వర్తింపజేయాలని మాజీ సైనికులు కోరారు. ఆదివారం బొబ్బిలి పాత కోటలోని మాజీ సైనిక సంక్షేమ సంఘంకార్యాలయంలో సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంఘ గౌరవాధ్యక్షుడు మరడ రామినాయుడు, అధ్యక్షుడు రేవళ్ల కిరణ్‌కుమార్ పర్యవేక్షణలో జరిగినసమావేశంలో మాజీ సైనికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు ఎన్.పాపారావు తదితరులు మాట్లాడుతూ పింఛన్ వస్తుందన్న కారణంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సంక్షేమ పథకాలు లభించడం లేదని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చూడడం సరికాదని పేర్కొన్నారు. మాజీ సైనికుల కోసం ప్రత్యేక వెటరన్ కార్డును తెల్ల రేషన్ కార్డు స్థానంలో ఇప్పించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. దీనికి ఆయన స్పందించి జిల్లా సైనిక అధికారి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఏ గోవిందనాయుడు, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఆర్ మోహనరావు, ట్రెజరర్ వీఎస్ శర్మ, మాజీ సైనికులు పాల్గొన్నారు.

పీ-4తో పేదరిక నిర్మూలన

రామభద్రపురం, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి):రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించడానికి పీ-4 పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని టీడీపీ మండలాధ్యక్షుడు కరణం విజయభాస్కరరావు తెలిపారు. ఆదివారం ఇట్లా మామిడిపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ద్వారా జిల్లాకు కూడా సాగునీరందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. బొబ్బిలి నియోజకవర్గంలో కూడా ఎమ్మెల్యే బేబీనాయన విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిధులతోపాటు సొంత నిధులు వెచ్చించి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే బేబీనాయనకు సాటిలేరన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కుంటున్న వివిధ సమస్యలపై గళమెత్తి పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తెచ్చారన్నారు. గ్రోత్‌సెంటర్, సాగునీటి పథకాలు, రహదారుల అభివృద్ధి, పాడిపశువుల సమస్యలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే బేబీనాయన పని తీరుకు నాలుగోస్థానం లభించడంపై ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారన్నారు. సమావేశంలో తెలుగుదేశం కార్యకర్త పోలినాయుడు పాల్గొన్నారు.

పార్టీ ఫిరాయించడం తగదు

బాడంగి, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): వైసీపీ బీఫారంపై ఎంపీటీసీలుగా గెలిచి టీడీపీలో చేరి పార్టీ ఫిరాయించడం తగదని వైసీపీ మండలాధ్యక్షుడు యామల శివ ప్రసాద్ పేర్కొన్నారు.ఆదివారం బాడంగిలో విలేకరులతో మాట్లాడుతూ గతంలో కోడూరు ఎంపీటీసీ-2 మరిశి శ్రీదేవి, ఇటీవల గూడెపువలస ఎంపీటీసీ పూడి సింహాచలం వైసీపీ నుంచి టీడీపీలోచేరడంతో ఎంపీపీ భోగి గౌరిపై అవిశ్వాసం కోసం ఇటీవల ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చారన్నారు. కార్యక్రమంలో శంకరరావు, తెంటు మధుసూదనరావు, తిరుపతిరావు, తోట రాజేశేఖర్, పూడి బాలలు పాల్గొన్నారు.

వంతెనలకు నిధులు మంజూరుచేయాలి

గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కురుపాం నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించాలని సీఎం చంద్రబాబును ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కోరారు. అమరావతిలో ఆదివారం సీఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. రహదారులు, వంతెనలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. వేంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మించాలని విన్నవించారు. అర్చకులకు సంక్షేమ పథకాలు నిలుపుదల చేయడం వల్ల వారు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వారికి సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని కోరారు. నాన్ షెడ్యూల్ ఏరియాలో ఉన్న దుడ్డుఖల్లు, టీకే జమ్ము, పిటి.మండ కొంచచిలకం, గుమ్మిగూడిగూడ, పంచాయతీలను షెడ్యూల్ ఏరియాలోకి మార్చాలని కోరారు. నీలకంఠాపరాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించారని ఆమె తెలిపారు.

గిరిజనుల ఉత్పత్తులకు గిట్టుబాటు కరువు

సీతంపేట రూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి):సీతంపేట ఏజెన్సీలో వ్యయ ప్రయాసలతో గిరిజన రైతులు సేకరించిన అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించడంలేదు.ఈ సీజన్‌లో వారపుసంతలకు గిరిజనులు తీసుకువచ్చే పుల్లదబ్బ, నారింజ పండ్లకు గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆదివారం సీతంపేట వారపుసంతకు రైతులు తీసుకువచ్చిన పుల్లదబ్బ పండు ధర సైజును బట్టి రూ.3, 4 వరకు పలికింది.అలాగే నారింజ ఒక్కో పండు ధర రూ.2 మాత్రమే పలకడంతో రైతులు దిగాలు చెందారు. గత వారానికి ఈ వారానికి ఒక్కో పండుకు రూపాయి వరకూ ధర తగ్గడంతో గిరిజనులు ఆవేదన చెందారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి ప్రతీ వారం పుల్లదబ్బ, నారింజ పండ్ల ధరను తగ్గించేస్తున్నారని రైతులు ఆరోపించారు.

వరహాల గెడ్డలో వరద ఉధృతి

పార్వతీపురం టౌన్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పట్టణం మీదుగా ప్రవహిస్తున్న వరహల గెడ్డలో ఆదివారం వరద ఉధృతి పెరిగింది. గత అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా వరహల గెడ్డలోకి వరదనీరు భారీగా చేరింది. మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నాయని, వాతావరణ శాఖ ప్రకటించడంలో వరహల గెడ్డ పరివాహక ప్రాంతమైన బైపాస్ కాలనీ, సౌందర్య థియేటర్ రోడ్డు, శత్రుచర్ల రియల్ ఎస్టేట్ కాలనీ, జనశక్తి తదితర కాలనీలు ప్రజలు వరహల గెడ్డ వరద ఉధృతికి ముంపునకు గురవుతామని భయాందోళనలు చెందుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరాజును వివరణ కోరగా లోతట్టు ప్రాంతాల్లో వరహల గెడ్డ వరద నీరు వెళ్లకుండా చర్యలు చేపట్టినట్టు తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక

కురుపాం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కురుపాంలోని పెన్షనర్ల సంఘ భవనంలో ఆదివారం విశ్రాంత ఉద్యోగులు నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. మన్యం జిల్లా పెన్షనర్ల అధ్యక్షుడు గంట జగన్నాథం ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో కురుపాంశాఖ అధ్యక్షుడిగా టి.పాండురంగ, సహాయ అధ్యక్షుడిగా జి.దాలినాయుడు, ప్రధాన కార్యదర్శిగా టీవీఎస్ఎస్ సోమయాజులు, కోశాధికారిగా జామి రామకృష్ణతో పాటు 28 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పింఛన్ పెంపు నిర్ణయంపై హర్షం

జియ్యమ్మవలస, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యేలకు పింఛన్ పెంచేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించడంపై మాజీ ఎమ్మెల్యే, గిరిజన జేఏసీ చైర్మన్ నిమ్మక జయరాజు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం జియ్యమ్మవలసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యేల పింఛన్ పెంపుదల విషయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు శాసనసభ సదుపాయాల కమిటీ సిఫార్సుకు అనుమతి, ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషమమన్నారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయం

గరుగుబిల్లి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అరకు తెలుగుదేశం పార్లమెంట్ కార్యనిర్వాహక కార్య దర్శి ముదిలిబాబు విజయవాంకుశం తెలిపారు.ఆదివారం లఖనాపురంలో జీఎస్టీసూపర్ సేవింగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంత ప్రజలు పలు అవస్థలు ఎదుర్కొన్నారన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు మేరకు అమలు చేస్తోందన్నారు. సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనన్నారు. కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు ఎస్.శంకరరావు, వెంకటరమణ, పాల్గొన్నారు.

మక్కువలో భారీ వర్షం

మక్కువ/ రూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మక్కువలో ఆదివారంసాయంత్రం భారీవర్షం కురిసింది. ఉదయం ఎండ తీవ్రతకు అల్లాడిన ప్రజలు.. సాయంత్రం కురిసిన వర్షంతో ఉపశమనం పొందారు. స్థానిక ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్డుపై పెద్దఎత్తున మురుగునీరు నిలిచిపోయింది.గంటపాటు కుండపోత వర్షం కురవడంతో రోడ్లు జలమయమయ్యాయి. కాలువల్లో మురుగు నీరు రోడ్డుపైకి చేరడంతో వాహనచోదకులు, స్థానికులు రాకపోలకు ఇబ్బంది పడ్డారు. సాయంత్రం కురిసిన వర్షంతో ఖరీఫ్‌లో వరి తదితర పంటలకు మేలు కలుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బొబ్బిలి రూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలి డివిజన్ పరిధిలో గల 33 కేవీ పారాది సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11 కేవీ నారాయణప్పవలస ఫీడర్‌లో సోమవారంఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు కొత్తలైన్ నిర్వహణ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు బొబ్బిలి విద్యుత్‌శాఖ ఏఈ బి.రఘు ఒకప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ఇతర ప్రాంతాల నుంచి అవకాశమున్న ఏరియాలకు విద్యుత్ సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు.

బొబ్బిలిలో వైద్యశిబిరం

బొబ్బిలి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలిలోని గెస్ట్‌హౌస్‌కాలనీలో పద్మభూషణ్, మహాకవి గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని అంబేడ్కర్ సాహితీ పీఠం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోరు సాంబయ్య, బొద్దాన అప్పారావు ఆధ్వర్యంలోఆదివారం సాహిత్య సభ, వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కటకం సతీష్‌కుమార్ మాట్లాడుతూ జాషువా రచనలు సమాజానికి వెలుగురేఖలుగా దారి చూపాయన్నారు. మహారాజ వైద్య విజ్ఞాన సంస్థకు చెందిన పలువురు వైద్యులు రోగులను పరీక్షించి మందులను పంపిణీచేశారు.కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు సుంకరి సాయిరమేష్, వార్డు కౌన్సిలరు తెంటు పార్వతి, మదర్ థెరీసా ట్రస్టు చైర్మన్ క్లైవ్ కూపర్, ఆదినారాయణ, మిరియాల సురేష్‌కుమార్, మరడ లక్ష్మునాయుడు పాల్గొన్నారు.

బాలకృష్ణ వ్యాఖ్యలు హేయం

రామభద్రపురం, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ సమావేశాల్లో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలు హేయమైనవని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు విమర్శించారు. ఆదివారం రామభద్రపురం వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెంబ్లీలో బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, చిరంజీవిపై దిగజారిపోయి మాట్లాడారన్నారు. కార్యక్రమంలోలక్ష్మణరావు, సావు వెంకట మురళీకృష్ణ, డర్రు పైడిరాజు, కనిమెరక అప్పారావు, చిన్నంనాయుడు పాల్గొన్నారు.

సమ్మెకు మద్దతు

వీరఘట్టం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ జిల్లా అధ్య క్షుడు వై.తిరుపతిరావు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఆదివారం వీరఘట్టంలో విలేకరులతో మాట్లా డుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీ షియన్లు వైద్యులకు మద్దతు తెలపాలని కోరారు.